## క్రియల్లో అంతర్యం :

[కథావస్తువు : భీష్ముడు తాను అవివాహితుడుగా నుండడానికి ప్రతిజ్ఞ చేయడం తండ్రి కామవాంఛ తీర్చడానికి కాదని తల్లి ప్రతిపాదేవి మహారాణి వొకానొక రాచక్రియ వొత్తిడిచేత వొప్పుకున్న ద్వితీయ వివాహానికని. ఇందుకు మూలం ఋగ్వేదంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.]

# ★ భీష్మ ప్రతిజ్ఞ ★

• నిడుదవోలు లింగమూర్తి •

దర్బారులో నున్న ప్రతిపాదేవి మహారాణికి, మహీపతి కౌరవ్యవులాలుడి దగ్గరనుంచి వేగు వచ్చిందని పరిచారికుడు మనవిచేసేడు. మహారాజా పార్శ్వగిరుడు పరమపదించిననాటి మొదలు ఆనాటివరకు అతి నిపుణతతో రాజ్యాంగవేత్తల మన్ననలందే తీరులో రాజ్యపాలన చేస్తూంది మహారాణి. రాజ్యాంగనిర్వహణకు కావల్సిన మేధస్సు చాతుర్యం, నిపుణత, గాంభీర్యం ఆమెలో మూర్తీభవించేయి.

కాని—

ఆనాడు వచ్చిన వేగుహారులు తెచ్చిన వర్తమానాలు ఆమెను కల్లోలపర్చేయి.

తన షరతుల కొప్పుకుంటూ వివాహమాడక పోతే మూణ్ణాళ్ళలో దండు ప్రయాణమౌతుందని వేగులో వుంది

మహీపతి కౌరవ్య వులాలుడు సమరానికే సర్వసిద్ధం చేస్తున్నాడని చారుల వర్తమానం.

మహారాణి దర్బారు చాలించి అంతఃపురం చేరుకుంది. ద్వితీయపుత్రుడు యువరాజు ఐన దేవవ్రతుని పిలిపించింది.

దేవవ్రతుడు మహారాణి మందిరానికొచ్చి:

"నమస్కారాలండీ అమ్మా. తక్షణం రమ్మని వర్తమానం చేసేరేం?" చేతులు జోడించి నిలబడ్డాడు.

ఆనాడు ఆమె దేవవ్రతుణ్ణి ఒక ప్రత్యేక అభిమానంతో చూసింది దగ్గరగా, పిల్చి ముద్దాడి పక్కగా కూర్చోబెట్టుకుని మహీపతి పంపిన వేగు యిచ్చింది. "చిన్నవాడివైనా సంప్రదించవల్సిన విషయం అవడంచేత పిలిపించే"నంటూ చెప్పింది.

దేవవ్రతుడు వేగు చూచేడు. వేగులో మహీపతి 'మహారాణి ప్రతిపాదేవి రాజ్యపాలన ఎన్నతగిందని తాను పట్టమహిషియందు అపుత్రికుడగుటచేసి ద్వితీయవివాహానికి సంకల్పించుకొన్నాడని, ప్రతిపాదేవియందు అనురాగోదయం కలిగిందని, యీ వివాహంవల్ల రాజమిథునం, రాజ్య మిథునం పరస్పరానురాగంతో వృద్ధిపొందవచ్చునని, తనకు ఆమెయందు కలిగే సంతానానికే వుభయ రాజ్యాలు చెందవచ్చని, ఆమె వివాహానికి అంగీకరించకపోతే నెయ్యమున కానిపని కయ్యమునైనా సాధించ తల్చేనని యుద్ధము తథ్యమని."

వేగు చదవడం ముగించి దీర్ఘమైన నిశ్వాసం విడిచేడు దేవవ్రతుడు.

"ఇప్పుడు పరిస్థితి అవగాహన అయిందా తండ్రీ,




# డన్‌లప్

టైర్ల పైన సుఖంగా
ప్రయాణం చెయ్యండి

TRADE MARK

DCX2 TG



తుది బ్రిటిష్ బెటాలియన్ ఇండియాను వీడే సందర్భచిత్రం.
మోటారు లాంచిమీద సైనికులు పెద్ద ఓడవద్దకు పోయేదృశ్యం.

మా బాబయ్య స్వర్గస్థులైన నాటినుంచి ఏ కల్లోలం కలగకుండా రాజ్యనిర్వహణలో లోటులేకుండా రోజులు వెళ్ళుతూవుంటే ఎంతో గర్వించేను. గాని భగవన్నిర్ణయం నేటితో మనకు ప్రతికూలంగా వుండేటట్టు వుంది" అంది ప్రతిపాదేవి.

"ఇందుకు ప్రత్యుత్తరం ఏదీ పంపలేదండి అమ్మా" అని ప్రశ్నించేడు దేవవ్రతుడు.

"పంపించేను. పంపించకుండా వుంటానా నాయినా. 'మహీపతి కనబర్చిన అభిమానానికి ప్రేమకి కృతఘ్నురాలనని, కన్యనైతే తప్పక వివాహమాడివుందునని, ఆమెయందు రెండు ప్రజ్వలమైన వాగ్నిగిరాంకురాలు వ్యుత్పత్తి కావడం మహీపతికి తెలియని విషయం కాదని, అందులో ప్రథమపుత్రుడు వ్యాసుడు తండ్రి మరణానంతరం పత్నీసమేతంగా అరణ్యవాసుడయినందున దేవవ్రతుడు యువరాజుగా నున్నాడని, యింక కొద్ది కాలానికి రాజు కానున్నాడని, వ్యాసునికి పాండవు జననంవల్ల తానిప్పుడే పితామహినయిందని, తనతో శృంగారం, ఆనందనీయం కాని అనుభవనీయంకాని కావని అందుచేత క్షమించమని.'"

"మీరు పంపిన వర్తమానం పర్యవసానం?"

"యుద్ధం తథ్యమని."

"యుద్ధమే జరిగితే మన సేన సరిపోతుందా? మనం జయించలేం అంటారా అమ్మా."

"జయాపజయములు మనచేతిలోనివా తండ్రీ. కేవలం భగవదిచ్ఛపై ఆధారపడి వుంటాయి. సైనికసంఖ్యతో నిమిత్తంలేదు. ధైర్యస్థైర్యాలతో రణోత్సాహంతో పోరాడేవారు పదిమంది సైనికులు మేలు, పిరికి వెన్నిచ్చి పరువెత్తే వేయిమందికన్నా."

"మన సైన్యంలో రాజద్రోహం తలపెట్టిన సేనానాయకులున్నారని మీ కేమేనా అనుమానముందా?"

"మహీపతి మీ వర్తమానం అందుకుని అది తోక వేడికోలుకింద లెక్కించివుంటారు. మీరు సమరానికి జంకినట్టుగా వూహించి వుంటారు. అందుచేత సమరానికి సిద్ధమేనని వేగు పంపడం మంచిదని నా తలంపు."

మహారాణి ఆసనంనుంచి లేచి పచారు చేయడం ప్రారంభించింది. పరిచారికణ్ని పిల్చి ప్రధానిని, సేనానాయకుల్ని సైన్యాధిపతిని రావించి ఆలోచనామందిరంలో నుంచమని ఆజ్ఞ జారీ చేసింది కుమారు నుద్దేశించి.

"సమర శరణ్యమని తోస్తున్నది. కాని మన సేనలు సమరసన్నాహంలో లేవు. మహీపతి అప్పుడే దండు బయద్దేరే సూచనలు కన్పిస్తున్నాయి రణమంటే రాజ్యంలో నున్న ప్రతివ్యక్తిని ఎంతో కొంత యిబ్బంది పెట్టాలి. ఇరువైపు రాజ్యాల్లోని యావత్ప్రజానీకం యిక్కట్లు పడవలసిందే. ధననష్టం ప్రాణనష్టం అపారంగా వుంటుంది. జేవాని కరిష్టము సంఘంలో అవినీతి హెచ్చుతాయి.

ఎందరెందరో వికలాంగులు అనాథలు ఔతారు. ఎందరి వంశాంకురాలో నశిస్తాయి. వర్ణసంకరణం జరుగుతుంది. ఆ మహీపతి ప్రణయవాంఛ ప్రళయ పర్యవసానం విన్నావా తండ్రీ."

"అమ్మా సైన్యాధిపతిని అమాత్యుల్ని రావింప కబురు చేసేరు ఎందుకో ?"

"ఏదో వక తుదినిర్ణయానికి రాకాలి కదా-ఆ నిర్ణయం అందరికీకూడా అనుసరణీయంగా వుందని తోస్తే ఉత్తమం అని."

"వారు వేచివుంటారేమో ఆలోచనామందిరానికి దయచెయ్యకూడదటండీ అమ్మా."

"పదవోయి తండ్రీ"

... ... ...

అమాత్యశేఖరుడు సైన్యాధిపతి వుపసేనానాయ అందరు ఆలోచనామందిరంలో సిద్ధంగా వున్నారు.

మహారాణి యువరాజు ప్రవేశించారు. మాతాపుత్రుల ముఖాలపై ఆందోళన ప్రస్ఫుటంగా కన్పిస్తున్నది.

మహారాణి సదస్యుల నుద్దేశించి పరిస్థితులు ఎరుకపర్చింది. సమరంయొక్క తుదినిర్ణయం ఎలా వుండేదీ వూహించమంది. సైనికుల స్థితి సేనల బలం ఎరుకపర్చుమన్నది. ప్రధానిని "ప్రత్యేక సలహా ఏంవిటి" అని ప్రశ్నించింది.

సైన్యాధిపతి సైనికుల్లో ఎక్కువమంది ఎక్కడెక్కడో విడిసివున్నారని సేనల నన్నిటిని సమకూర్చి సమరానికి సిద్ధపర్చేసరికి కొంత కాలహరణం తప్పదని మనవిచేసేడు.

సమరానికి సరిపోయే ధనం ధనాగారంలో లేదని రాజ్యంలో నుండే ప్రజని రణోత్సాహవంతుల్ని చేయడానికికూడా వ్యవధి కావాలని ఆ వ్యవధిలేకుండా శత్రువు వస్తే అపజయం తప్పదని



వీలుంటే యుద్ధం తప్పించే వుపాయం ఆలోచ నీయమని సలహా యిచ్చేడు

యువరాజు దేవవ్రతుడు అంతా విన్నాడు. తల్లి వేపు తిరిగి—

"అమ్మా యిందాక మీరు శలవిచ్చింది, ఇప్పుడు వారు మనవిచేసింది విన్నాక ఏ విధానైనా తప్పించడం మేలనిపిస్తున్నాది. నన్నడిగితే..."

"నీమనోగతాభిప్రాయం చెప్పు నాయనా. అనుమాన పడనక్కరలేదు."

"మీరు అనంగీకారంగా లేకుంటే వివాహానికి వొప్పుకోండి."

"హర ! హర ! యీ చేతులతో నిండు హృదయంతో నాకు యువరాజ పట్టాభిషేకం చేసేనే. నేనే మళ్ళీ నిన్ను రాజ్యభ్రష్టుణ్ని చేయగలనా,"

"మీరు ఉదారదృష్టితో చూడాలంటే అమ్మా. మీ పుత్రవాత్సల్య మమకారంలో మీరు పడి ప్రజానీకాన్ని పడరాని యిక్కట్లకి లోను చేస్తారు."

"నిన్ను విడనాడేకన్నా ఏదైనా చేస్తాను తండ్రీ."

"ప్రతిపాదేవి మహారాణి ప్రజలపాలిట పెన్నిధి అన్న ప్రఖ్యాతికి కళంకం కలుగుతుందండీ అమ్మా."

"ప్రజలకోసం నా పుత్రుణ్ని వొదులుకోవాల్సిన దుర్దినం వొచ్చిందా ! యువరాజా నీవిచ్చిన సలహా పూర్తి పర్యవసానం నీకు తెలుసా. నీకు వాడు రాజ్యకాంక్ష లేకపోవచ్చు నీ సంతతి రాజ్యకాంక్షాపరులై బలం చేకూర్చుకుని ఎదురొక్కవచ్చు, అప్పుడేనా యుద్ధం తప్పదు."

"మీకు అలాటి సందేహముండనక్కరలేదండీ అమ్మా నాకు రాజ్యకాంక్ష లేనేలేదు నా సంతతి గురించికూడా మీరు చింతించనవుసరము లేదు నాకు సంతతే కలుగకుండా నేను అవివాహితుడుగా బ్రహ్మచారిగా వుంటానని యిదిగో యిప్పుడే ప్రతిజ్ఞ చేస్తున్నాను."

"దేవవ్రతా ! ఆజన్మాంతం బ్రహ్మచారిగా వుండడం ఎంత కష్టమో గ్రహించేవా ?"

"కష్టమే కావచ్చునండీ అమ్మా కాని వొక మహీపతి పుత్రభిక్ష పెట్టమని వేడినప్పుడు రెండు మహారాజ కుటుంబాల్ని కలహకల్లోలాల్నుంచి తప్పించి ఆనందడోలికల్లో వుర్రూతలూగించడానికి వుభయరాజ్యాల ప్రజల్ని వొత్తిడినుండి అరిష్టాలనుంచి తప్పించి ధనప్రాణనష్టం కాకుండా కాపాడడానికి నేను అవివాహితుడుగా బ్రహ్మచారిగా నున్నా నా త్యాగం వాటికి మించిపోదు."

"కాని......"

"మీరు మరేమీ శంకించకూడదు మహారాణి ప్రతిపాదేవి యిటు వార్ష్ణగిరులకు అటు కౌరవులకు మాతృశ్రీగా వుండడమే నా అభిమతం. మీరు నేను ప్రత్యేకంగా మనవి చేయనక్కరలేదు కాని మీయందు మహీపతికి పుత్రోదయం కాకపోయినా ఆ పుత్రుడు రాజ్యార్హుడు కాకపోయినా తండ్రిలా అపుత్రకుడైనా వార్ష్ణగిరుడైన పాండవునికి పాండవేయులకి రాజ్యపాలనలో అర్హత ప్రసాదించాలి."

దేవవ్రత—యువరాజావారు నిర్ణయానికి రావడంలో అసమాన ప్రజ్ఞ చూపించేరని ప్రధాని సూచించేడు.

"చిరంజీవీ ! నీవు ప్రజాక్షేమం రాజ్యక్షేమం యోచించి భీషణప్రతిజ్ఞ చేసేవు కాని తల్లి పునర్వివాహ వాంఛ తీర్చుకుందికి కుమారుణ్ని భ్రష్టుణ్ని చేసిందని లోకం అనుకోవచ్చు."

"లోకంలో అందరూ ఆలోచనాహీనులు కారండీ అమ్మా రాజ్యాగపు వొత్తిడి లేకుంటే మహారాణి ప్రతిపాదేవి ద్వితీయవివాహాని కొప్పుకుని వుండదని పుత్రుడు బ్రహ్మచారిగా వుండ భీష్మించుకుంటాడని యోచించకపోరు. అమ్మా అలక్ష్యమైతే సమయం మించిపోవచ్చు. అనుజ్ఞ యిస్తే నేను వేగిరం పోతుంది. అవుసరమైతే నేనే పోయి వర్తమానం అందచేస్తాను."

"సరే నేను వెళ్ళనీయండి మహామంత్రీ విన్నారా దేవవ్రతుని భీషణ ప్రతిజ్ఞ. దేవవ్రతా భీష్మించుకున్నావు...భీష్మించుకున్నావు - భీష్ముడవు."

---

* ఆనందవాణి